కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ - చండూరు



మండలంలో 119 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వాళ్లకు సాంకేతిక కారణంగా నిలిచిపోయాయని తెలిపారు. త్వరలో వాళ్లకు కూడా అందజేయనట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నిర్మల, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

శనివారం | జనవరి 18, 2025 | www.navatelangana.com

ఐటీఐ అభ్యర్థులకు 20న ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిషిప్ ,జాబ్ మేళా

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లొండ జిల్లా పరిధిలో గల అన్ని ప్రభుత్వ , ప్రైవేటు యందు ఉత్తీర్ణులైన అన్ని ట్రేడ్ల ఐటీఐ అభ్యర్థులకు ఈ నెల 20న ఉదయం 10గంటలకు అనుముల ప్రభుత్వ ఐటీఐ కళాశాల అనుముల వివిధ పరిశ్రమలలో అప్రెంటిసిషిప్ ట్రైనింగ్ చేసేందుకు ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిషిప్ ,జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మల్లిఖార్జున్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు వెబ్సైట్ www.apprenticeshipindia.gov.in తమ పేర్లు నమోదు చేసుకొని ఆ నకలు కాపీని బయో డేటా ఫారంతో పాటు సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిషిప్ , జాబ్ మేళాకు హాజరుకావాలని పేర్కొన్నారు. అభ్యర్థులకు ప్రభుత్వ ప్రైవేట్ కంపెనీల యందు అప్రెంటిసిషిప్, జాబ్ కల్పించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం. సెల్ నెంబర్లు 8686880100, 8341387860 సంప్రదించాలని పేర్కొన్నారు.

గ్రామసభలను ఓపికతో ...

పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్
- రైతు భరోసా సర్వేకు జిల్లాలో 140 బృందాలు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కై నిర్వహించనున్న గ్రామసభలను ఓపికతో ,పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి , నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు .శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి సూపర్వైజరీ అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నాలుగు పథకాలకు సంబంధించి విధివిధానాలను గ్రామ సభలో ప్రజలకు వివరించి జాబితాను చదివి వినిపించి అర్హులను మాత్రమే ఆయా పథకాలకు ఎంపిక చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం కొన్ని పథకాల కింద లబ్దిదారుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ మొదటి విడతన ప్రాధాన్యత క్రమంలో లబ్దిదారులకు అందజేయనున్నట్టు తెలిపారు. నల్గొండ జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె అధికారులను అభినందించారు.

రైతు భరోసా సర్వేకు జిల్లాలో 140 బృందాలు : కలెక్టర్

రైతు భరోసా సర్వేకు జిల్లాలో 140 బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. ఈ నెల 16 నుండి రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 138 రెవెన్యూ గ్రామాలలో సర్వేను పూర్తి చేసినట్లు తెలిపారు. ఎ రేషన్ కార్డులకు సంబంధించి వచ్చిన అర్హత జాబితాను, దరఖాస్తులను ఆయా మండలాల వారిగా సిబ్బంది ద్వారా క్షేత్ర స్థాయి పరిశీలన చేయిస్తున్నామని ,ఇప్పటివరకు 70శాతం సర్వేను పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల కింద అర్హత ఉన్న జాబితాను 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలకు వివరించి గ్రామ సభల ఆమోదం పొందిన తర్వాత ఇన్చార్జి మంత్రి అనుమతి తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో చిక్కిన డిండి ఆర్ఐ

- కల్యాణలక్ష్మీ చెక్కుకు రూ.10వేల లంచం
- మూడేండ్లుగాఇబ్బంది పడుతున్న బాధితుడు

నవతెలంగాణ-డిండి



డిండి మండల తహసీల్దారు కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ఐ శ్యామ్నాయక్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు శుక్రవారం దొరికిపోయారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం పడమటితండ గ్రామానికి చెందిన రాత్లావత్ పాండునాయక్ తన కూతురు అఖిల వివాహం 2021 సంవత్సరం డిసెంబర్ 10న చేశాడు. మూడేండ్ల క్రింతం కల్యాణ లక్ష్మీ కోసం ధరఖాస్తు చేసుకొని తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. డిండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్నాయక్ కల్యాణలక్ష్మీ ఫైల్ కదిపేందుకు 10 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. 5 వేల రూపాయలు ఇచ్చినా మిగతా 5 వేల రూపాయలు ఇచ్చేవరకు పనిజరగదని పైలుపై సంతకం పెట్టకుండా రెండేండ్లుగా వేధిస్తున్నాడు చేసేదేమీలేక ఈ నెల1న ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.శుక్రవారం ఉదయం 8:15గంటలకు రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం ఊర్మిళానగర్లోని తన ఇంట్లో శ్యామ్నాయక్ బాధితుడు పాండునాయక్ వద్ద రూ.5వేలు లంచం తీసుకుంటుండగా నల్లగొండ రేంజ్ ఏబీసీ డిఎస్పీ యం. జగదీష్చందర్ ఆధ్వర్యంలో అధికారులు పట్టుకున్నారు. శ్యామ్నాయక్ గతంలో పీఏపల్లి మండలంలో లంచం తీసుకుంటూ పట్టుబడి సస్పెండ్ అయ్యాడని సమాచారం. ఏసీబీ అధికారులు శ్యామ్నాయక్ ఇంటిని సోదాచేస్తున్నట్లు తెలిపారు. డీఎస్పీ తోపాటు నల్లగొండ ఏసీబీ ఇన్స్పెక్టర్లు బి.వెంకట్రావు, బి.రామారావు, రంగారెడ్డి జిల్లా ఏసీబీ ఇన్స్పెక్టర్ కె.సుజిత అధికారులు ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్



నవతెలంగాణ మిర్యాలగూడ

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండలంలోని పాములపాడు, పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగమోత్కూర్, గుర్రప్పగూడెం, భీమనపల్లి, కాల్వలపాలెం, బొమ్మకల్, సీత్యతండా, తోపుచర్ల, ఇస్కబాయి గూడెం, గండ్రవానిగూడెం, కుక్కడం గ్రామాలలో పర్యటించి ప్రజలను, నాయకులను కలసి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అభివృద్ధి పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు ఈ నెల 26 నుంచి అమలు చేస్తున్న రైతు భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇడ్లు పథకాలను ప్రతిఒక్కరికీ అందించే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ రిటైర్ ఉద్యోగులు, సీనియర్ నాయకులు, చదువుకునే యువత, గ్రామ సమస్యలు, అభివృద్ధి పై అవగాహన ఉన్న కార్యకర్తలతో కలిపి గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిటీ ద్వారా గ్రామ సమస్యలు, గ్రామ అభివృద్ధి కి కావాల్సిన అవసరాలు తెలుసుకొని, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమం పథకాలు నిరుపేదలకు అందే విధంగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో నవ తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను పత్రికా రిపోర్టర్ బొడ్డుపల్లి ముత్యాలతో కలిసి ఎంపీపీ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్నో సమస్యల్ని ఉన్నది ఉన్నట్టుగా రాస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు ప్రజాప్రతినిధులకు సమస్యలను తెలియపరచడంలో నవ తెలంగాణ పత్రిక ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మంగ్యా నాయక్ మహేందర్, కార్తీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ కార్డుకు మార్గదర్శకాలు జారీ

- కొత్త రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ
- కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుంచి కొత్త ఆహార భద్రత కార్డుల జారీకి సంబందించిన విధివిధానాలు పౌరసరఫరాల కమిషనర్ శుక్రవారం వెల్లడించారు.2014 మెమో నెంబర్ . 900/సిఎస్-1-సిసిఎస్/2014 సిఎ ఎఫ్ అండ్.28.11.2014 ప్రకారం జారీ చేశారు. కొత్త రేషన్ కార్డులు జారీచేయడం అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. నూతన రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని వారి కుటుంబాల జాబితా రాష్ట్ర స్థాయిలో తయారు చేసినట్లు ప్రకటించారు. ఈ రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా రాష్ట్ర ప్రభుత్వం కులగణన ఆధారముగా తయారు చేసి జిల్లాలకు పంపించారు. రేషన్ కార్డులు లేని వారి జాబితా సాంకేతికంగా రాష్ట్ర స్థాయిలో రూపొందించి జిల్లాలకు విడుదల చేశారు.జిల్లాకు వచ్చిన రేషన్ కార్డులు లేని జాబితాను మండలం వారిగా ఎంపీడీవో , మున్సిపల్ కమిషనర్లకు పంపిణీ చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవో, మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఈమొత్తం ప్రక్రియను నిర్వహించడానికి బాధ్యులుగా చేశారు. ఎంపీడీవో ,మున్సిపల్ కమిషనర్లు వారికి వచ్చిన జాబితాను



తిరిగి గ్రామ పంచాయతీవారిగా సంబందిత పంచాయతీ కార్యదర్శులకు, వార్డు అధికారులకు పంపి ప్రభుత్వ నిబంధనలప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హతలు నిర్ణయించే ప్రక్రియ ఈనెల 16 నుంచి ప్రారంభించాల్సి ఉంది. ముసాయిదా జాబితాను 21న జరగనున్న గ్రామసభ , వార్డు సభలలో ప్రదర్శించి, చదివి వినిపించి, చర్చించిన తరువాత ఆమోదిస్తారు. గ్రామసభ లేదా వార్డు సభల ద్వారా ఆమోదించబడిన లబ్దిదారులు అర్హత జాబితాను మండల ,మున్సిపల్ స్థాయిలో ఇచ్చిన లాగిన్ లో నమోదు చేసి జిల్లా కలెక్టర్ లాగిన్ కు పంపాలి.. ఆ విధంగా పంపిన జాబితా జిల్లా కలెక్టర్ పరిశీలించి, సంతృప్తి చెందితే సివిల్ సప్లై కమిషనర్ కు పంపించాల్సి ఉంటుంది. ఆ జాబితా ప్రకారం కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుంది. అర్హత కలిగిన వ్యక్తికి ఒకే ఒక్క (రేషన్) ఆహార భద్రత కార్డును ఉండేలా చర్యలు తీసుకోవాలని నిబంధనలు జారీ చేశారు.

ఆహార భద్రతా కార్డు అర్హతలు

ఆహార భద్రత కార్డుల జారీ కోసంవార్షిక కుటుంబ ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50 లక్షలు నగర ప్రాంతాలలో రూ.2.00 లక్షల ఆదాయ పరిమితి వుండాలి. వ్యవసాయ భూమి పరిమితి తరి భూమి అయితే 3.20 ఎకరాలు మెట్ట భూమి అయితే 7.20 ఎకరాల లోపు వుండాలని నిబంధన జారీ చేశారు.

ప్రజా సంఘాలకు మద్దతు ఇవ్వండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూరు

ప్రజా సంఘాల కు మద్దతుగా ఉండి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో ప్రజా సంఘాల సభ్యత్వ కార్యక్రమంలో ఆయనమాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు భాగంగారైతు భరోసా, రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగులకు వృద్ధాప్య పింఛన్లు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, కర్నాటి యాదగిరి, ఖమ్మం రాములు, కక్కునూరి నగేష్, పెద్దగాని నరసింహ, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కడవరకు కమ్యూనిస్టుగా యాదయ్య

నవతెలంగాణ-చిట్యాల



సీపీఐ(ఎం) నాయకులు, ప్రజానాట్యమండలి జిల్లా కళాకారుడు మందుగుల యాదయ్య (47) కడవరకు కమ్యూనిస్టు నాయకునిగా ఉన్నారని ఆయన మరణం తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. శుక్రవారం గ్రామంలో యాదయ్య భౌతికకాయాన్ని వారు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నప్పటినుండి ఎర్రజెండా అభిమానిగా, డప్పు కళాకారుడిగా పలు నాటికలు, పాటలు పాడుతూ ప్రజల్ని చైతన్యవంతులను చేశారని అన్నారు. యాదయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. యాదయ్య అంతిమ యాత్ర లో ప్రజా నాట్య మండలి కళాకారుల డప్పు, కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మల్లం మహేష్, సీనియర్ నాయకులు పామను గుళ్ళ అచ్చాలు, మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, గంటెపాక శివ,జిట్ట స్వామి, విజయ, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు నర్సింహా, పంది నరేష్, మాదరబోయిన వెంకన్న, గ్రామ మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య, కల్లూరి లక్ష్మయ్య ఉన్నారు.

కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-చిట్యాల

ఈ నెల19 న హైదరాబాద్ లో జరిగే మాదిగల మహా గర్జనను విజయవంతం చేయాలని పట్టణ కేంద్రంలోని మహనీయుల విగ్రహాల వద్ద మహా గర్జన కరపత్రాలను ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు పోలేపల్లి సత్యనారాయణ, అవురంది సోమలు మాదిగ, బరాల యాదగిరి మాదిగ, పొన్నాల రాంబాబు మాదిగ, నాగిళ్ళ ప్రసాద్ బైండ్ల తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు సిద్ధం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధి హామీ చట్టం 2023-24 సంవత్సరానికి సోషల్ ఆడిట్ ప్రారంభించనున్నందున రికార్డులు సిద్ధం చేయాలని ఎంపీడీఓ ఎం శేషగిరిశర్మ కోరారు. శుక్రవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడ్గవర్నెన్స్ రికార్డులు అప్డేట్ చేయాలని, ప్రతి గ్రామంలోనూ ప్రతిరోజు కనీసం 25 మందికి ఉపాధి హామీ పనులు కల్పించాలని, ప్రతి గ్రామపంచాయతీ నర్సరీలో విత్తనాలు నాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి ఏపీడీ బాలకృష్ణ, ఏపీఓ కళావతి, ఇసి పురుషోత్తం, దుర్గం శ్రీనివాస్, బాలు, రాజేశ్వరి, రేణుక, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భూములకు పట్టాలు ఇప్పించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



దామరచర్ల మండలంలోని కల్లెపల్లి గ్రామంలో గల సర్వే నెం.148లోని భూములను టీఎం88 కింద పట్టాలు అందించాలని గ్రామస్థులు శుక్రవారం సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ తాము సర్వే నెం.148లోని భూములను తమ తాతల కాలం నాటి నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, గత ప్రభుత్వంలో తహసీల్దార్ సర్వే చేసి పట్టాలు, పాస్బుక్కులు ఇచ్చారని తెలిపారు. కానీ ఐదేండ్ల క్రితం తమకు తెలియకుండా పహాణీలో తమను తొలగించారని ,అప్పటి నుంచి తాము తహసీల్దార్కు పలుమార్లు విన్నవించినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తిరిగి సర్వే చేయించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగయ్య. సైదయ్య, సైదులు, నాగేష్, పిచ్చయ్య, నాగమ్మ రమణ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షాశిబిరం

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వెలిమేడు గ్రామంలో డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశం ప్రారంభించి మాట్లాడుతూ ఇలాంటి మంచికార్యక్రమాలు నిర్వహించిన డీసీఎం అసోసియేషన్, సహస్ర ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా 150మంది కంటిపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మెన్మారగోని యాదయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి, శ్రీశైలం, డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాజా పాషా, గోలి గణేష్, అంశాల సత్యనారాయణ, ఆరూరి నరసింహ, అంతటి వెంకటేశం, మంకాల లింగస్వామి పాల్గొన్నారు.

అర్హులైన వారికే రైతు భరోసా

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్



నవతెలంగాణ -కేతేపల్లి

అర్హులైన రైతులకు రైతు భరోసా అందేటట్లు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతుభరోసా అమలు చేయడంలో భాగంగా, కొర్లపాడు గ్రామ పరిధిలో జరగుతున్న భూ సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. వ్యవసాయ యోగ్యం కానీ నాలా లే ఔట్లు, ఇండ్లు,ఫ్యాక్టరీలు,మైనింగ్ తదితర భూముల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా సర్వే చేసి అర్హులైన రైతులకు రైతు భరోసా అందేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి ,తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ,వ్యవసాయ అధికారి పురుషోత్తం ,వ్యవసాయ విస్తరణ అధికారులు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో బాలునికి గాయాలు

నవతెలంగాణ-క్లాక్టవర్



విద్యుద్ఘాతంతో బాలునికి గాయాలైన ఘటన శుక్రవారం నల్లగొండ మున్సిపాలిటీ 18వ వార్డులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. 18వ వార్డులోని శ్రీరామ్ నగర్ కాలనీ ఫెస్-2 రోడ్ నెంబర్-3కి చెందిన కందగట్ల కృష్ణ గీతా దంపతుల కుమారుడు 11ఏండ్ల నవదీప్ బిల్డింగ్ పైన పతంగి ఎగర వేస్తున్నాడు. వారి ఇంటి పక్కన ఉన్న కరెంటు తీగలకు పతంగి చిక్కడంతో దాన్ని తీయడానికి ఇనుపరాడుతో కొట్టాడు. దీంతో బాలుడు విద్యుద్ఘాతానికి గురికావడంతో 50శాతం గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



లీగల్ మెట్రాలజీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పలు దుకాణాలలో కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్, నిత్యవసర వస్తువులు ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు శుక్రవారం లీగల్ మెట్రాలజీ అధికారులు నాంపల్లి మండల కేంద్రంలోని మద్యం దుకాణాల వద్ద ఉన్న కూల్ డ్రింక్స్ దుకాణాలను, కూల్ డ్రింక్స్ ఏజెన్సీలను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల సందర్భంగా లక్కీ వైన్స్ వద్ద ఉన్న కూల్ డ్రింక్స్ షాప్ లో అధిక ధరకు కూల్ డ్రింక్ విక్రయిస్తుండగా పట్టు కోవడం జరిగిందని షాపు యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఏ షాపు యజమానులైన వస్తువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం కానీ భూముల గుర్తింపు కోసమే భూసర్వే

● తహసీల్దార్ అమీన్ సింగ్



నవతెలంగాణ-మద్దిరాల

సాగు కు యోగ్యం కానీ భూముల గుర్తింపు కొరికే భూ సర్వే ను పక్బంధిగా నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ అమీన్ సింగ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు నిర్వహిస్తున్న భూసర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించి మాట్లడారు. తమ సిబ్బంది ప్రతి గ్రామంలో భూ రికార్డులను పరిశీలించి సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలకేంద్రంలో అధికారులతో కలిసి ప్రత్యేక్షంగా పాల్గొని సర్వే నిర్వహించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి అనిసా రూహి, ఆర్ఐ వహీద్, ఏఈఓ అనుషా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయేతర భూములను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండలంలోని అనంతారం, మామిడాల గ్రామాలలో వ్యవసాయేతర భూములను శుక్రవారం సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ హరిప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న భూముల వివరాలను మండల వ్యవసాయ అధికారికీ తెలియజేసి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఏఈవో లక్ష్మీ చైతన్య, సర్వేయర్ అలెన్ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

● కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలో పలు గ్రామాల్లో ఆకస్మికంగా పర్యటించి సర్వే పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో మండలంలోని పెదవీడు, చౌటపల్లిలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిర ఇండ్లు, లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములను,అసైన్డ్ స్థలాలను పరిశీలించారు. పెదవిడిలోని 252,



253, 540 సర్వే నెంబర్లలో ఉన్న మైనింగ్ లీస్ ఏరియా, విశ్వంబరా సిమెంట్ భూములను సైతం పరిశీలించారు. 252, 253లో ఉన్న రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను, వ్యవసాయం చేయని భూములను, చౌటపల్లిలోని 875 సర్వే నెంబర్లు లావణ్య పట్టా భూములను, సర్వేనెంబర్ 540 వ్యవసాయ, వ్యవసాయేతర భూములను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచన చేశారు. ప్రతి లబ్దిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని, ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని పేర్కొన్నారు. బాధ్యతగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను, భూముల మ్యాపులను పరిశీలించారు. వీరివెంట ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ మంగ రాథోడ్, డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ వంశీ,ఏ డి ఏ రవికుమార్, ఏఈఓ రమ్య, మండల సర్వేయర్ సమీర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు సరికాదు



● టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ రాములు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితి పెంపు సమంజసం కాదని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని టీఎస్ యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన నేరేడుచర్ల పాలకవీడు గరిడేపల్లి మండలాల ప్రాంతీయ సమావేశానికి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితిని పెంచడం సరికాదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వీలైనంత త్వరగా అందించాలని, ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ఖాళీలను పూర్తిచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ నివేధికను తెప్పించుకొని వెంటనే అమలు పరచాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న ఏపీసీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శులు వీరారెడ్డి, బాలసైదిరెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సాంబయ్య, జిల్లా కన్వీనర్ శ్రీనయ్య, సైదులునాయక్, వెంకటేశ్వరరావు, రాఘవరెడ్డి, రామానుజ, వెంకటేశ్వర్లు, అక్కయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు రైతు భరోసా

● జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-చివ్వెంల

అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలు, ఆత్మీయ భరోసా, సాగులో ఉన్న భూములకు రైతు భరోసా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సాగులో



లేని భూములు గుర్తించాలని మండల అధికారులను ఆదేశించారు. సాగు చేయని భూములలో రాళ్ల, గుట్టలను సర్వేయర్ ద్వారా వివరాలు సేకరించాలని, లే అవుట్‌లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీల భూములను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు వెరిఫికేషన్ పత్రాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో సిహెచ్ సంతోష్ కుమార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితమైన రైతు భరోసా

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలను ప్రకటనలకే పరిమితం చేసిందని అన్నదాతలను బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు భూక్య నాగు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగో విడత రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేపర్ ప్రకటన చేసి కనీసం మూడు నెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు రైతుల ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమ కాలేదని రైతులకు బ్యాంకర్లు చెప్పి పంపిస్తున్నారని అన్నారు. ఇప్పటికే చెప్పిన హామీలు అమలు చేయకపోవడమే కాక రైతులను ఇన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఇప్పటికే ఎస్ఆర్ఎస్పి కాలువలో నీళ్ల రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కిసాన్ సంస్థలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

కిసాన్ సంస్థలతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్చలు జరపాలని టీకేఎంయు అనుబంధ సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం ఆయన నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయం ప్రజాభవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, సీపీఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డితో కలిసిమాట్లాడుతు గత 52 రోజులుగా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరి ప్రాంతంలో రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లే వాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్లపై అన్ని డిమాండ్లపై కిసాన్ సంస్థలతో వెంటనే చర్చలు జరపాలని, వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, ఎస్కేయం అన్ని రాష్ట్రాలలో కిసాన్ మోర్చా మహా పంచాయత్ నిర్వహిస్తుందని, రైతు డిమాండ్లకు మద్దతుగా తెలంగాణ వ్యవసాయ కార్మిక మరియు ట్రేడ్ యూనియన్లు పాల్గొంటారని ఆయన తెలిపారు.

'రైతులందరికీ రుణమాఫీ చేయాలి'

నవతెలంగాణ-మునగాల

రైతులందరికీ రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలని రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం గణపవరంలో నవతెలంగాణతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు రైతులకిచ్చిన రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదని తెలిపారు.



నాలుగవ విడత రూ.2 లక్షలు రుణ మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం నెల రోజుల క్రితం ప్రకటించిందని గుర్తు చేశారు. అయినా నేటికి నిధులు విడుదల చేయక పోవటం విడ్డూరంగా ఉందన్నారు. డిసెంబర్ మొదటి వారం తరువాత సన్నరకం ధాన్యం అమ్ముకున్న రైతులకు రూ.500 బోనస్ నేటికీ అందలేదన్నారు. రైతులకు బోనస్ ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిందని విమర్శించారు. ఈ నెల 26నుంచి అందిస్తున్న రైతు భరోసా రెండు సీజన్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వానాకాలంలో రైతులకు రైతు భరోసా అందలేదని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గణపవరం సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి వేల్పుల అంజయ్య, గొల్లపూడి కనకయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలో స్టాఫ్ నర్స్ నియామకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పరిధిలో బస్తీ దవాఖానాలో సిబ్బంది లేకపోవడంతో మగ్గంనగర్ ఎర్రగట్టు ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో ఆయన ఆదేశాల మేరకు స్టాఫ్ నర్స్ సునీత గురువారం బాధ్యతలు తీసుకొని ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ షరీఫ్ 12వ వార్డ్ కౌన్సిలర్ వెలిదండ సరిత వీరారెడ్డి వల్లభ దాసు కృష్ణ ఎస్కే సైదా తదితరులు పాల్గొన్నారు.

483 కేజీల గంజాయి కిల్లన్‌లో వేసి బూడిద

● పర్యావరణానికి హానీ కలగాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-మఠంపల్లి

జిల్లాలో 44 కేసుల్లో సీజ్ చేసిన 483 కేజీల గంజాయిని పర్యావరణానికి ఎటువంటి హానీ కలగకుండా కిల్లన్‌లో వేసి బూడిద చేసినట్టు ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ శుక్రవారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల ప్రకారం పర్యావరణ రక్షణ, ప్రజా ఆరోగ్యానికి హాని కలగకుండా నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం సిబ్బంది సహకారంతో కిల్లన్ అనే అత్యాధునిక సాధనంతో బూడిద చేశామన్నారు. 44 కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.1కోటి 20 లక్షల విలువ వుంటుందన్నారు. గంజాయి బూడిద చేసే ప్రక్రియను పూర్తిస్థాయి భద్రత, రక్షణ చర్యలు తీసుకుని నిభందనలు పాటిస్తూ పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హానికలగకుండ జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. అత్యంత భద్రత గల ప్రదేశం అయినందున ఇతరులను అనుమతించలేదన్నారు. ఈ గంజాయిని జిల్లాలో గత సంవత్సర కాలంలో 15 పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ నివారణ అందరి సామాజిక బాధ్యత అని,



డ్రగ్స్, గంజాయి వినియోగించడం వల్ల యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగం నేరం అని ఎస్పీ అన్నారు. గంజాయి నివారణలో జిల్లా పోలీసు కృషి చేస్తుంది అన్నారు. డ్రగ్స్ అమ్మకం, రవాణా, వినియోగంకు సంభందించి పోలీసులకు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల అలవాట్లను గమనిస్తూ చెడు వ్యసనాలకు లోనవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ, సూర్యాపేట డీఎస్పీలు శ్రీధర్ రెడ్డి, రవి, డిసిఆర్‌బి డీఎస్‌పి మట్టయ్య, సీఐ చరమంద రాజు, ఎస్ఐ యాకూబ్, పంచాయితీ కార్యదర్శులు సలీం, మామిడి స్వామి, ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.

'జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం'



నవతెలంగాణ-సూర్యాపేట

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు తమ ఉద్యమాలను విడతలవారిగా కొనసాగిస్తామని సీనియర్ పాత్రికేయులు పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో నిర్వహించిన శాంతిదీక్ష కార్యక్రమానికి మద్దతును ఇచ్చి సంఘీభావం ప్రకటించిన అనంతరం వారు మాట్లాడారు. పోరాటాల పురిటిగడ్డ జిల్లా కేంద్రంలో జర్నలిస్టు భవనం ఏర్పాటు ప్రక్రియ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించిన సంగతి పాలకులు మరచిపోవద్దన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టు లను విస్మరించి పాలకులు మాత్రం లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు, కొత్త వారికి అక్రిడేషన్ లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులందరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలన్నారు. జర్నలిస్టు భవనాలు లేకపోవడం వలన ప్రస్తుతం జర్నలిస్టులు రోడ్ల మీద గడిపే దయనీయమైన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేపడతామని పేర్కొన్నారు. తమ పిలుపును అందుకుని యూనియన్ లకు అతీతంగా వచ్చి శాంతి దీక్షకు మద్దతు ఇచ్చిన జర్నలిస్టులు అందరికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండా శ్రీనివాస్ గుప్త, బంటు కృష్ణ, బూపతి రాములు, వేణుమాధవ్,పి. సైదిరెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు, తొలిదశ ఉద్యమ కారులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, బచ్చు పురుషోత్తం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కొండా శ్రీనివాస్, మల్లికార్జున్, పల్లె మణిబాబు, కొండ్లె క్రష్ణయ్య, జలగం మల్లేష్, గట్టు అశోక్, శ్రీనివాస్, ఉయ్యాల నర్సయ్య, దేవరగట్ల సతీష్, మామిడి శ్రవణ్, జహీర్, వాసా చంద్రశేఖర్, సోమా సుమన్, పాషా, పడిసిరి వెంకట్, వల్దాస్ శంకర్,అహ్మద్, గౌసుద్దిన్, దుర్గం బాలు, చిరంజీవి, వెంకట్, సాయి కృష్ణ , మధుసూధన్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

'కళ'తో ప్రజల్లో నిత్య చైతన్యం

● ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న, జిల్లా అధ్యక్షులు రాంబాబు



నవతెలంగాణ-చిలుకూరు

ప్రజానాట్యమండలి కళ అనేది నిత్యం ప్రజలను చైతన్యవంతులుగా చేయడం కోసమే అని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాపురం గ్రామంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న జిల్లాస్థాయి శిక్షణా శిబిర కేంద్రాన్ని ప్రారంభించగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ కళ కోసం కాదు ప్రజల కోసం నిత్యం ప్రజలను చైతన్య పరచడం కోసం పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పెరుగుతున్న ధరలు వస్తువుల మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో ప్రదర్శించడం కోసం ఈరోజు కొండాపురం గ్రామంలో శిక్షణను బలోపేతం చేయడం కోసం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులు శిక్షణా శిబిరానికి వచ్చి వారి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహ రావు బి స్వరాజ్యం అశోకు మైబెల్లి నాగ సైదులు కోటేశ్వరరావు జయరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రహదారులను నిర్మించాలి

● సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

హుజూర్‌నగర్ పట్టణంలో ధ్వంసమైన సీసీ రహదారులను నూతనంగా నిర్మించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం ఈ విషయమై పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని బాబు హాస్పటల్‌కి వెళ్లే దారిలో, సత్యవతి హెూటల్ నుండి లక్కవరం బైపాస్ రోడ్డు వరకు అధ్వానంగా రహదారి తయారైందని అన్నారు. ఈ రహదారి గుండా మఠంపల్లి, హుజూర్నగర్ మండలాలకు వందలాది వాహనాలు వెళు తుంటాయన్నారు. రహదారిబాగా లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రంథాలయం నుండి స్మశాన వాటిక కు వెళ్లే రహదారి,కోదాడ మెయిన్ రోడ్డు నుండి ఏపీఎం అపార్ట్మెంట్ వెళ్లే రహదారి, ఎన్ఎస్పి క్యాంపు స్కూలు నుండి సాయిబాబా దేవాలయాలకు వెళ్లే రహదారి కూడా అధ్వానంగా మారాయ న్నారు. వీటితోపాటు పట్టణంలో ఇంకా అనేక రహదారులు అధ్వానంగా మారాయని ఈనెలలో జరిగే చివరి పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక జెండాగా తీసుకొని ఈరహదారుల నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి,పట్టణ కమిటీ సభ్యులు తుమ్మకొమ్మ యోన,రేపాకుల మురళి, తురక వీరయ్య, పాశం వెంకటనారాయణ, శీలం వెంకన్న, దుగ్గి వేణు తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



ఈ నెల 25 నుంచి 28 వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు సంగారెడ్డిలో జరగనున్నాయని, ఈ సభలో కేంద్ర రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారనీ, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం 3టౌన్ కేంద్రం కుప్పిరెడ్డి గూడెంలో మహాసభలు జయప్రదం చేయాలని, కరపత్ర ప్రచారం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజా సమస్యలు ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, వాటి పరిష్కారం కోసం మహాసభలో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, త్రీ టౌన్ కార్యదర్శి చిట్లింకి యాదగిరి ,కమిటీ సభ్యులు మేకనబోయిన సైదమ్మ, పందిరి సత్యనారాయణరెడ్డి, బోళ్ల నాగేందర్‌రెడ్డి, నల్ల మేకల అంజయ్య, నారాయణ వీరారెడ్డి, వెంకటరెడ్డి, ఉప్పల జాన్ రెడ్డి, ఆర్ శ్రీనివాసరెడ్డి, పందిరి పద్మ, మందడి పద్మా రెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, చిట్లంకి రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు సుధా బ్యాంక్ రజతోత్సవాలు



● బ్యాంక్ చైర్మెన్ మీలా మహదేవ్

నవతెలంగాణ-సూర్యాపేట

సుధా బ్యాంక్ ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మూడు రోజుల పాటు పాటు రజతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ చైర్మెన్ మీలా మహదేవ్, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్‌లు తెలిపారు. శుక్రవారం స్థానిక బ్యాంకులోని మినీ ఆడిటోరియంలో నిర్వహించిన వేడుకల్లో మీలా మహదేవ్ కేక్ కట్‌చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. సూర్యాపేట సర్వీస్ బ్రాంచ్‌లో కొత్తగా నిర్మించిన స్ట్రాంగ్ రూమ్ లాకర్లను ప్రారంభించి మొదటి లాకర్‌ను భాగ్యశ్రీ వెంకన్నకు అందజేశారు. ఈనెల 18 పుష్య బహుళ పంచమి సందర్భంగా 22వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు త్రివేణి గార్డెన్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఆర్ఐ ఆప్త ఫౌండర్ చిమట శ్రీనివాస్ పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత విద్వంసురాలు డాక్టర్ ద్వారం లక్ష్మీ ని సన్మానించనున్నట్లు తెలిపారు. పోపూరి పల్లవిచే కర్ణాటక గాత్ర కచేరితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అందులో బాగంగా రజతోత్సవ, త్యాగరాజ ఆరాధన ఉత్సవాల కరపత్రాలను ఈ సందర్భంగా వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల, డైరెక్టర్లు బొనగిరి భాస్కర్, కక్కిరేని చంద్రశేఖర్, శంకర్ లాల్, ఏపూరి శ్రవణ్ కుమార్, బానావత్ సుజాత, డాక్టర్ మీలా సందీప్, పుర ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా, తోట శ్యామ్ ,గుడిపూడి వెంకటేశ్వరరావు, అప్పంశ్రీనివాసరావు, గాలి శ్రీనివాస్, వెంకన్న, తోట సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మేనేజర్లు సైదులు, రవీందర్ రెడ్డి,బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాదా కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మా ఊరి ముచ్చట్లు' పుస్తక కవర్ పేజీ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని లింగాల గ్రామ గొప్పతనాన్ని తెలుపుతూ యువ రచయిత రణపంగ శ్రవణ్ పూలే రాసిన 'మా ఊరి ముచ్చట్లు' పుస్తకం యొక్క ముఖచిత్రాన్ని గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయం ముందు గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు మాట్లాడుతూ లింగాల పల్లె గొప్పతనాన్ని, ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను వివరిస్తూ గ్రామ గొప్పతనాన్ని చాటే విధంగా తమ గ్రామ చరిత్ర పుస్తకాన్ని తమ గ్రామానికి చెందిన యువకుడు రాయటం సంతోషమని, శ్రవణ్ ను అభినందలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పుస్తకాలు ఎన్నో రాయాలని పరువులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు రణపంగ కృష్ణ, అణగారిన కులాల ఐక్యవేదిక ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు రణపంగ సైదులు, రిటైర్డ్ పోలీస్ అధికారి దాచేపల్లి సుధాకర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రణపంగ దుర్గయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కేసిరెడ్డి శోభ, నల్లపు శ్రీనివాస్, దొంగరి గోపి, ఇంజమూరి సోమయ్య, గ్రామ కార్యదర్శి చెరుకుపల్లి జానయ్య, రణపంగ శ్రీను, రణపంగ వెంకన్న, రణపంగ రవి, కొత్తపల్లి రత్నం పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొనతం నాగిరెడ్డి శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులు గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇండ్లస్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులను ఎంపిక చేయటంలో అధికార పార్టీ జోక్యం లేకుండా చూడాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు జూలూరు అశోక్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు అంబటి నాగేశ్వరావు, రమణ, బూత్ అధ్యక్షులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఎడవల్లి సైదిరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు బర్త్‌డే శుభాకాంక్షలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి బర్త్ డే సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో పాలక వర్గం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బంది బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు బర్త్ డే శుభాకాంక్షల తెలియజేసిన పాలకవర్గానికి సిబ్బందికి ప్రజాప్రతినిధులకు కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన భర్త గెల్లి రవి, వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి, పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, వెలగల రాజయ్య, పలుగుల శ్రీనివాస్, రాములు, బాబు, వెంకటేష్, మండల నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా దర్గా గంధం ఊరేగింపు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గురువారం రాత్రి దర్గా గంధం ఊరేగింపు నిర్వహించారు. వార్డు మాజీ సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్ తన సొంత నిధులతో సుమారుగా 1000 వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కోల లింగంగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, కోఆప్షన్ మాజీ సభ్యులు యాకూబ్, గజం లచ్చినర్సు, కళ్లెం బాబురావుగౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుంచు సంజీవ తదితరులు పాల్గొన్నారు.





రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-మోటకొండూర్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో కామారెడ్డిలోని బీసీ డిక్లరేషన్‌లో రజకులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశ్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. రజకులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, పాత బకాయిలను విద్యుత్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. రజకుల పట్ల విద్యుత్ అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. రాబోయే బడ్జెట్‌లో రజకులు ఆర్థికంగా ఎదగడానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వడ్డెమాను బాలరాజు, వడ్డేబోయినజహంగీర్, శ్రీరాములు, నాగరాజు, శ్రీను, మహేశ్, జంగవెల్లిరాజశేఖర్, మరికుక్కలమహేష్, యాదయ్య, సురేష్, జహంగీర్ పాల్గొన్నారు.



ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బీబీనగర్

ఈనెల 19న మానుకోటలో జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు పంజాల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలాలను ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రభానునాయక్, జిల్లా అధికార ప్రతినిధి సోమవారంశంకర్, నాయకులు రాముగౌడ్, ఎండి మున్న,తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్ సహాయంతో టీబీ శాంపిల్స్ సేకరణ

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలపరిధిలోని గట్టు సింగారం గ్రామంలో శుక్రవారం టీబీ లక్షణాలు ఉన్న వారి నుండి శాంపిల్స్ తీసి రామన్నపేట ఏరియాస్పత్రికి పంపి అక్కడినుండి బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రికి డ్రోన్ సహాయంతో తరలించవచ్చని అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ భరత్ రాథోడ్ మాట్లాడారు. ఈ డ్రోన్ వల్ల మారుమూల గ్రామాలకు వెళ్లి అక్కడున్న టీబీ వ్యాధిగ్రస్తుల నుండి శాంపిల్స్ తీసుకొని త్వరగా ఆస్పత్రులకు పంపించడం, టీబీ లక్షణాలు ఉంటే మెడిసిన్ అందించేందుకు డ్రోన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారదా, సూపర్వైజర్ సరోజన, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఏఎన్‌ఎం విజయ, ఎయిమ్స్ సిబ్బంది, విద్యాసాగర్, నందాకిశోర్. డ్రోన్ పైలెట్స్, ఆశాలు, దుర్గమ్మ, మదనమ్మ, స్టలస్ జానకి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తో ప్రజలకు నిరాశే

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను ప్రజలను నిరాశ పరిచిందని బీఆర్‌ఎస్ మునుగోడు నియోజకవర్గ నాయకులు ఆందోజు శంకరాచారి తెలిపారు. అందోజు శంకరాచారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే ప్రతి ఒక్క ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కాంగ్రెస్‌పై విజయం సాధిస్తుందని కవితక్క చెప్పారని తెలిపారు. కాంగ్రెస్‌పై పోరాటం చేస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెంట తెలంగాణ సమాజం బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ అమలుపై ఇందిరాపార్కు వద్ద చేసిన ధర్నా విజయవంతమైన సందర్భంగా బీసీ సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ అన్ని వర్గాల ప్రజల తరపున పోరాటాలకు ఎమ్మెల్సీ కవితక్క నాయకత్వం వహించి మళ్ళీ కేసీఆర్ సంక్షేమపాలనను తీసుకురావాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల వాటా తెలకపోతే ఎన్నికలు జరగనివ్వమని హెచ్చరించారు. కవితను కలిసిన వారిలో బీఆర్‌ఎస్ మునుగోడు నియోజకవర్గ నాయకులు కత్తుల పద్మయాదవ్, పోకల ఎలిజబెత్, గండు నాగేంద్రబాబు, పూదరికృష్ణ, వేముడాలరాణి, సంతోష్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ మాజీ చైర్మెన్

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను శుక్రవారం హైదరాబాద్‌లోని క్యూ న్యూస్ కార్యాలయంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, ఓబీసీ పట్టణ అధ్యక్షులు కాల్య నాగరాజు, కాంగ్రెస్ మహిళా పట్టణ అధ్యక్షురాలు కాల్వ స్వాతి, యువజన కాంగ్రెస్ నాయకులు బింగి నరేష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



అర్హులకు పథకాలు అందజేసేందుకే క్షేత్రస్థాయి సర్వే

- **కలెక్టర్ హనుమంతరావు**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి మండలంలోని అనంతారం గ్రామంలో రైతుభరోసా, రేషన్ కార్డుల జారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భువనగిరితో పాటుగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాద గిరిపల్లి, తుర్కపల్లి మండలంలోని వెలుపులపల్లి, బొమ్మల రామారం మండలంలోని ప్యారారం గ్రామం, బీబీనగర్ మండలం గ్రామ పంచాయతీలలో సంక్షేమపథకాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆయా సర్వేనెంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్‌స్థలాలను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి రైతు దగ్గర నుండి వివరాలు సేకరించారు. కలెక్టర్ రైతుతో మాట్లడుతూ ఎంత వ్యవసాయ భూమి ఉందని, దానిలో ఎంత మేరకు ఇండ్లు, ప్లాట్లు చేయడం జరిగిందని ఆరా తీశారు. ఇందులో వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరివేత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. భూభారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ భూములకే రైతు భరోసా చెల్లిస్తుందని, లేఅవుట్లు చేసిన భూములు, రాళ్ల, రప్పలు, నాలా కన్వర్షన్, చేసిన భూములు, సాగుకు అనువుగా లేని భూములను నిశితం గుర్తించి రైతు భరోసా తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ప్రకారం పలు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇంటి సభ్యులతో మాట్లాడారు ఇంట్లో ఎంతమంది కుటుంబసభ్యులు వుంటారని, ఏమి వృత్తి చేస్తారు, ఇండ్లు ఎవరి పేరు మీద ఉందని, ఏమి అయినా పొలం వుందా అనే వివరాలు సేకరించారు. రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్దిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్, యాదగిరిగుట్ట మండల తహసీల్దార్ దేశ్య, వ్యవసాయ అధికారి సుధారాణి, తుర్కపల్లి ఎంపీడీవో ఝాన్సీబాయి, శ్రీ ఉమా, బొమ్మలరామారం తహసీల్దార్ శ్రీనివాస్, బీబీనగర్ తహసీల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

20న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి



- **జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహా**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రామకృష్ణాపురం-పెంచికల్‌పహాడ్ టు వేములకొండ వరకు నేషనల్ హైవేపై అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దయ్యాలనర్సింహా డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వీరవెల్లి గ్రామంలోని ప్రజలతో ఈనెల 20జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని గ్రామ ప్రజలతో సంతకాల సేకరణ, అండర్‌పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర రామకృష్ణాపురం పెంచికల్‌పహాడ్ టు వేములకొండ వరకు నేషనల్ హైవేపై అండర్‌పాస్ నిర్మాణం లేకపోవడంతో అనేకమంది ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రమాదాలను అరికట్టి, అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలనికోరుతూ ఈనెల 20న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. 2010 నుండి 2024 వరకు రోడ్డు దాటుతూ ప్రమాదం గురై మరణించిన ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన వికలాంగులైన వారికి నష్టపరిహారం, నెలవారి పింఛన్ చెల్లించాలని కోరార., ప్రతిరోజు హైవే నుండి నాలుగు మండలాలు 40 గ్రామాలకు పైగా భువనగిరి వివిధ ప్రాంతాలకు ఈ రోడ్డు ద్వారా ప్రయాణాలు చేస్తున్న ఆటో, బైక్, కారు, ఇతర వాహనాలు ప్రయాణికుల రోడ్డు దాటడానికి వెంటనే నిర్మాణం చేపట్టి ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, అండర్‌పాస్ నిర్మాణ కమిటీ కన్వీనర్ సిలివేరు ఎల్లయ్య, కోకన్వీనర్ మందాడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, బోనగిరి రాములు, భిక్షపతి, పాండు, శేఖర్ రెడ్డి, పారిజాత, ఆకిటి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కంచి లలిత, చంద్రమౌళి, పుష్ప, కొండేకృష్ణ, రేగు రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవకతవకలు లేకుండా సర్వే చేపట్టాలి

- **కలెక్టర్ హనుమంతరావు**

నవతెలంగాణ-బొమ్మలరామారం, తుర్కపల్లి



అవకతవకలు, పొరపాట్లు లేకుండా రైతు భరోసా, రేషన్ కార్డు లబ్దిదారుల ఎంపిక జాబితాను తయారు చేయాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ప్యారారం, తుర్కపల్లి మండలంలోని వెలుపులపల్లి, గ్రామంలో సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంత వ్యవసాయ భూమి ఉందని, దానిలో ఎంత మేరకుఇండ్లు, ప్లాట్లు చేశారని ఆరా తీశారు. ఇందులో వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. ఇంట్లో ఎంత మంది కుటుంబసభ్యులు వుంటారని, ఏమి వృత్తి చేస్తారు, ఇల్లు ఎవరి పేరు మీద ఉందని, ఏమైనా పొలం వుందా అన్న వివరాలను సేకరించారు. రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌లో తప్పిదాలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్దిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకల్లో రామన్నపేట టీం సభ్యులు

నవతెలంగాణ-రామన్నపేట

హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీసులో నిర్వహిస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకల్లో శుక్రవారం రామన్నపేట మండల తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పాల్గొని ఆయన్ను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం రామన్నపేట మండల అధ్యక్షులు కళ్లెం ఉపేందర్, మండల కమిటీ సభ్యులు కాకి శ్రీకాంత్, సునీత, శివ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రాజపేట

వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం రాత్రి మండలంలోని రఘునాథపురం గ్రామంలో జరిగింది. ఏఎస్ఐ మైసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొంత వెంకటేశం (35) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య రజిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు.





రోడ్డుకు మరమ్మతులు

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలం చౌదర్‌పల్లి గ్రామం రహదారి అడుగడుగునా గుంతలుపడడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతుండడంతో శుక్రవారం బీజేపీ నాయకులు వారి సొంత డబ్బులతో రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ పదేండ్ల నుండి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చౌదర్‌పల్లి గ్రామం నుండి కేకే తండా, చీకటిమామిడి వరకు రోడ్డు వేస్తానని మాట ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు గుర్రం ప్రవీణ్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు నమ్ముండ్ల శ్రీను, గుండెబోయిన మధు, నమ్ముల శ్రీను, సతీష్ యాదవ్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నీలం పద్మ వెంకట్‌స్వామి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలుగా, స్టేట్ మహిళా కాంగ్రెస్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్, ఆలేరు పట్టణానికి చెందిన నీలం పద్మ వెంకట్ స్వామి మూడోసారి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల అనితలను మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానికసంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా పనిచేయాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీను ప్రజలలోకి తీసుకుపోయి ప్రభుత్వ పథకాలను డోర్ టు డోర్ చేరవేయాలని మహిళా కాంగ్రెస్ మహిళలపై ఉంటుందన్నారు. రాబోయేరోజులలో మహిళలకు ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని తెలిపారు.





ఓపెన్‌జిమ్‌కు, యోగా హాల్‌కు నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలో ఓపెన్‌జిమ్‌కు, యోగాహాల్‌కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ యాదాద్రి వాకర్స్ అర్బన్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ప్రభుత్వవిప్ ఐలయ్య ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. యోగాహాలుకు మార్చి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో యాదాద్రి వాకర్స్ గౌరవ అధ్యక్షులు సీసా కృష్ణ, అధ్యక్షులు కసావు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షరీఫ్, కోశాధికారి ఎక్కలదేవి భాస్కర్, ఉపాధ్యక్షులు శెట్టిశంకర్, బందారపు మల్లేశ్, సహాయ కార్యదర్శులు గవ్వల లక్ష్మణ్, లెంకలపల్లి శ్రీనివాస్, తోట సత్యనారాయణ, కటకం నగేష్, కార్యవర్గ సభ్యులు రాగిర్ ఉమాపతి, గడ్డమీది లక్ష్మీనారాయణ, మూడ నర్సింహ, వల్లకాటి నగేష్, గుండ్లపల్లి నర్సింహ, చంద్రగిరి కృష్ణ, చుక్కల రవి, సామల నర్సింగ్‌రావు, సుదగాని స్వామి, వాకర్స్ గౌరవ సభ్యులు దీకొండ వెంకటేష్, కలకుంట్ల శేఖర్, సుధగాని శ్రీరాములు, మిట్ట వీరేష్, బడుగు మల్లేష్, ఎం.రాజు, రంగ సత్యం, నవీన్, మచ్చ చంద్రమౌళి ఉన్నారు.



అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందాలి

- **అదనపు కలెక్టర్ గంగాధర్**

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వే పనులు పగడ్బందీగా నిర్వహించి, అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ గంగాధర్ సూచించారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. అధికారులందరూ సమన్వయంతో పనులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకూబ్‌నాయక్, ఏపీఓ వెంకన్న, గ్రామపంచాయతీ తదితరులు పాల్గొన్నారు.



చలో ఢిల్లీ కరపత్రం విడుదల

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి -10 న ఢిల్లీలో నిర్వహించే మహాధర్నా కరపత్రాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ 2011వ సంవత్సరం నుండి ఇప్పటివరకు రూ.300 పెన్షన్ ఇస్తూ వికలాంగులను మోసం చేస్తుందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వ వాటా రూ.5వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టంలో వికలాంగులకు 200 పని దినాలు కల్పించాలని, వికలాంగుల పరిరక్షణచట్టాన్ని దేశవ్యాప్తంగా పటిష్టంగా అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు బాబు, నాయకులు విజయ్‌కుమార్, బానోతుహరి, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి పై దుండగుల దాడి

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని చాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ డ్యూటీకి తన సొంత గ్రామం ఆలేరు మండలం శారాజీపేట నుండి చాడకు వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేసి విచక్షణా రహితంగా కొట్టారు. దీంతో గాయా లయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స కోసం 108లో భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు. నిందితుల కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జనవరి 18, 2025 | www.navatelangana.com

భూ సర్వేను పకడ్బందీగా చేయండి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నకిరేకల్



రైతు భరోసా కోసం చేస్తున్న భూ సర్వేను పకడ్బందీగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని తాటికల్ గ్రామంలో జరుగుతున్న భూ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను సర్వేలో తొలగించాలన్నారు. సాగు భూములకు మాత్రమే రైతు భరోసా వస్తుందని, సర్వేలో నిష్పక్షపాతంగా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ ఎస్.కె. జమీరుద్దీన్, ఏఈఓ విక్రమ్ సందీప్, సీనియర్ అసిస్టెంట్ రాజలక్ష్మి, సిబ్బంది ఉన్నారు.

సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఆలయ నిర్వాహకులు కాంబోజు మహేందర్, గడ్డం నర్సింహ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విధిగా ఈ రోజుల్లో ప్రతి ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. మనం ఏదైనా ఊరికి వెళ్ళేటప్పుడు మనకు రక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు నాగరాజు, కూరేళ్ళ రాజశేఖర్, వారాల శోభన్‌బాబు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అమ్మేవారిని, వినియోగించే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండను తీర్చి దిద్దేందుకు గాను మిషన్ పరివర్తన కింద ఇదివరకే అవగాహన కార్యక్రమాలను, చర్యలను తీసుకుంటున్నప్పటికీ మరోసారి అన్ని పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఎవరైనా విద్యార్థులు గంజాయి, మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు దృష్టికి వస్తే వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేయాలని అన్నారు. రైతులు ఎక్కడైనా గంజాయి పండిస్తున్నట్లయితే గుర్తించి అలా గంజాయి పండించిన వారికి రైతు భరోసా వంటివి నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిట్యాలలో న్యూ హోప్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్ డీ అడిక్షన్ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అలాంటి కేంద్రాన్ని నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని ఆమె జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణిని ఆదేశించారు.

ఎస్పీ శరత్‌చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా మిషన్ పరివర్తన పేరు మీద ఇప్పటివరకు అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్స్ కేంద్రం హైదరాబాద్ డిఎస్పి బిక్షపతిరావు, ఆర్డీవోలు వై. అశోక్ రెడ్డి ,రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, పోలీస్ అధికారులు, ఇతర అధికారులు హాజరయ్యారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నల్గొండ పట్టణంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ ఆవుట రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర జరుగుతున్న పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో సీపీఐ(ఎం) చేపట్టిన ఆందోళన ఫలితంగా కలెక్టర్ ఈ నెల15 నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారని తెలిపారు. కానీ అక్కడ డోజర్ బండితో పిచ్చి మొక్కలు కంపచెట్లు తొలగించడం మినహా ఎలాంటి ఇతర పనులు చేపట్టలేదని తెలిపారు. పగిలిన అద్దాలు, చోరీకి గురైన విద్యుత్ వైర్లు ,మద్యం సీసాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నట్టు మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మౌలిక వసతులు కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు ఈ నెల 26 నాటికి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, ఎస్కే లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి , నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్

నవతెలంగాణ - నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



కొత్త రేషన్ కార్డుల జారీకే నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేశారు.సర్వే బృందం చేస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను, జాబితాను పరిశీలించి అర్హులను మాత్రమే రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని అన్నారు. అర్హత ఉన్న పేర్లను అక్కడికక్కడే నిర్ధారించాలని సూచించారు. రేషన్ కార్డుల సర్వే సందర్భంగా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించాలని చెప్పారు .అనంతరం ఆమె అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, గుడ్లు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అంగన్వాడీ కేంద్రం రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేసి ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని, చిన్నపిల్లలు ఎంతమంది ఉన్నారని అడిగారు. పిల్లల బరువు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని, పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని అంగన్వాడీ కేంద్రం టీచర్ ఆయాలకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో రోడ్లను నిర్మించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రోడ్లను నాణ్యత ప్రమాణాలతో ప్రజావసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే క్రమంలో సంబంధిత శాఖ ఇంజనీర్లు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో రోడ్ల నిర్మాణకు సహకరించాలని కొన్నిచోట్ల నీటి సరఫరా పాత పైపులైన్లు పరిశీలించాలని, కాల పరిమితి ఆయనచో వాటి స్థానంలో రోడ్లకు ఇరువైపులా ముందస్తుగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నేటి సరఫరా పైపులైన్లు నిర్మాణం చేపట్టాలని వాటి అంచనా నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలోని రోడ్లన్నీ టెండర్లు పూర్తయ్యాయని ఈఈ సీతారామయ్య కలెక్టర్‌కు వివరించారు. గడేపల్లి టు జాన్పాడు రోడ్, అనంతగిరి టు చాన్పల్లి, దొండపాడు ఎన్హెచ్ 9 పనులు పూర్తయ్యాయని టెండర్లు పూర్తయిన పనులన్నీ 24 నుండి పనులు మొదలు పెడతామని తెలిపారు. కొన్నిచోట్ల ఎలక్ట్రికల్ స్తంభాలు షిఫ్టింగ్ జరుగుతుందని అది పూర్తయిన వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపడతామని ఈఈ పేర్కొన్నారు సూర్యాపేట పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కొరకు స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ ఈఈకి ఆదేశించారు. మంజూరైన పనులు చేపట్టడంలో జాప్యం ఉండకూడదని రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన సిసి రోడ్లు డ్రైన్లు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద చేపట్టిన రోడ్లన్నీ మార్చి 30 ఒకటో తేదీ కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన ఆయుష్ బిల్డింగులని ఏప్రిల్ మొదటి వారంలో పూర్తయ్యేటట్లుగా పనులు జరగాలన్నారు. మండలాల్లోని అన్ని పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం మార్చి రెండో వారంలో పూర్తి చేయాలన్నారు. ఎమ్మార్ఆర్,సి ఆర్ ఆర్ కింద చేపట్టిన పనులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న 2 బిహెచ్ కె పనులు త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్సీ ప్రకాష్ ,ఈఈ వెంకటయ్య, ఈఈ ఆర్ అండ్ బి సీతారామయ్య, డిఈ పవన్, మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణ్ కుమార్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

పేదలకు పథకాలు అందే విధంగా చూడాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గ్రామాల్లో అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం ఆమె దేవరకొండకు వెళుతూ మార్గమధ్యలో గల గుమ్మడవెల్లి గ్రామంలో ఆమె కాసేపు ఆగి గ్రామంలో అధికారులు చేపడుతున్న రేషన్ కార్డుల లబ్దిదారుల ఎంపిక సర్వేను పరిశీలించారు. సంక్షేమ పథకాల ఎంపిక విషయంలో అధికారులను, లబ్దిదారులను, ప్రజలను వివరాలను అడిగి తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో రేషన్ కార్డు లేనటువంటి ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని ,అధికారులు పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులైన పేదలకు పథకాలు అందే విధంగా చూడాలని అన్నారు. కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, కొండమల్లేపల్లి ఎంపీడీవో బాల్ రాజ్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, కలమ్మ లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

తహసీల్దారుల సమీక్షా సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం తుంగతుర్తి నియోజ కవర్గంలోని తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్, మోత్కూర్, అడ్డగూడూరు, శాలిగౌరారం 9 మండలాలకు సంబంధించిన తహసీల్దార్లు మరియు సూర్యాపేట ఆర్డీఓలతో కలిసి ఎమ్మెల్యే మందుల సామేలు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై లబ్ధిదారుల గుర్తింపు క్షేత్రస్థాయిలో జరిగేందుకు ఎమ్మార్వోలంతా కృషి చేయాలని, సాగు చేయని భూముల గుర్తింపు విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేయించాలని తదితర విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్ తో పాటు 9 మండలాల ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఈ నెల 25నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సలీం పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 5వ వార్డు గరుడాద్రి కాలనీలో ఇంటింటికి సీపీఐ(ఎం) ప్రచార కర్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజల సమస్యలలో కొట్టుమిట్టాడుతున్న అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరు కెరటం కష్టజీవుల సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు సందర్భంగా 25న సంగారెడ్డి పట్టణంలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు బహిరంగ సభకు పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బివి .రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ,పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, శాఖ సభ్యులు బొడ్డుపల్లి సైదులు, సంజీవరెడ్డి, పి విజయకుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట రైల్వేస్టేషన్‌లో అన్ని రైళ్లనూ ఆపాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట రైల్వే స్టేషన్‌లో అన్ని రైళ్లు ఆపకపోవడం మూలంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున నారాయణాద్రి ఎక్ర్పెస్, ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, కాచిగూడ-మిర్యాలగూడ డెమో రైళ్లను ఆపాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాదులో స్థానిక బీజేపీ నాయకులు శుక్రవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి,ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ కరోనాకు ముందు పట్టణ కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో రైళ్లు ఆగేవన్నారు. నేడు అవి ఆగకపోవడం మూలంగా దూర ప్రాంతాలకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.రైల్వే అధికారులతో మాట్లాడి రామన్నపేటలో రైళ్లు ఆపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ.శ్యామ్ సుందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, మండలఅధ్యక్షులు బండ మధుకర్‌రెడ్డి, నార్కట్‌పల్లి మండల అధ్యక్షుడు శంకర్, వెంకటేశం తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

నవతెలంగాణ-చిట్యాల



రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందిన ఘటన మండలంలోని బొంగుని చెరువు గ్రామంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎంపాల వెంకటరెడ్డి ట్రాక్టర్ డ్రైవర్‌గా పదేండ్ల నుండి గుండ్రంపల్లి గ్రామ శివారులో గల దొడ్ల డైరీ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. శుక్రవారం ఉదయం ట్రాక్టర్ నడుపుకుంటూ చిట్యాలకు వస్తున్న క్రమంలో వెలిమినేడు శివారులో గల శివం గార్డెన్ సమీపంకు రాగానే ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుమారుడు అనిల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మ తెలిపారు.

చౌటుప్పల్‌ను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశా

నవతెలంగాణ-చౌటుప్పల్

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు



చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రాజకీయ పార్టీ లకతీతంగా పాలకవర్గం, అధికార యంత్రాంగం, పట్టణ ప్రజల సహకారంతో అభివృద్ధిని సాధిస్తూ ముందుకు తీసుకెళ్లాలని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఐదేండ్ల కాలంలో అనేక ఆటుపోట్లు, ప్రకృతి సహకరించకపోయినా రెండేండ్ల కరోనాతో సమస్యలు ఎదురైనా, వరదలతో ఇబ్బంది ఏర్పడినా ప్రజల్లో ఉండి ప్రజల కోసం పనిచేశానని తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందజేయడం జరిగిందన్నారు.శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహాయ సహకారంతో ఎక్కడా లేని విధంగా చౌటుప్పల్‌ను ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు.150 కోట్ల రూపాయలు ఖర్చుచేసి పట్టణంలో రోడ్లు, డ్రయినేజీ నిర్మాణాలు, విద్యుత్తుదీపాలు, ప్రధాన లింకు రోడ్లు, నీటి సమస్య పరిష్కారంతో పాటు అనేక సమస్యలు పరిష్కరించామని తెలిపారు. వంద కోట్ల రూపాయలు ఖర్చుచేసి రోడ్లు, డ్రయినేజీలు పూర్తిచేశామన్నారు.మున్సిపాలిటీకి సంబంధించి ఐదేండ్లలో రూ. 55 కోట్లతో రోడ్లు, డ్రయినేజీ, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. రాజకీయాలకతీతంగా మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేశామన్నారు. 90శాతం రోడ్లు నిర్మాణం పూర్తిచేసినట్టు తెలిపారు. పట్టణకేంద్రంలో రూ.10కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టానన్నారు. సుమారు ఐదు కోట్ల రూపాయల పనులు పూర్తయినట్టు చెప్పారు.ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు.

వ్యవసాయేతర భూముల పరిశీలన

నవతెలంగాణ-అర్వపల్లి



రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయతర భూముల క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా సూర్యాపేట జిల్లా ఆర్డీవో వేణుమాధవ్ సర్వేను పరిశీలించారు. పరిశీలన వివరాలను తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ జై.శ్రీనివాసులు తిమ్మాపురం గ్రామంలో పరిశీల నిర్వహిస్తున్న. సర్వే నంబర్ 338లోని భూమిని వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయతలు భూములపై సర్వే సక్రమంగా నిర్వహించి నివేదికను తెలియజే యాలన్నారు. సందర్భంగా రెవిన్యూ అధికారులు. రెవిన్యూ అధికారులు సీనియర్ అసిస్టెంట్ జలంధర్ ధర్ , ఆర్ఐ వెంకట్ రెడ్డి ఏఇవో సత్యంలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్.. కేసు నమోదు

నవతెలంగాణ-మద్దిరాల



అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్, ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యం.వీరన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన పులిగిళ్ళ లింగయ్య తన సొంత ట్రాక్టర్‌తో జి కొత్తపల్లి గ్రామ శివారు నుండి ప్రవహిస్తున్న పాలేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారం మేరకు తమ సిబ్బంది మద్దిరాల ఎక్స్ రోడ్డు సమీపంలో పట్టుకొన్నట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ నిమ్మ యశ్వంత్, యజమాని లింగయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేడు నవోదయ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-కోదాడటౌన్

నేడు (జనవరి 18న) ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నవోదయ ఎంట్రన్స్ ప్రవేశ పరీక్ష 2025 జరుగుతుందని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ యందు పరీక్షలు నిర్వహణ చీఫ్ సూపరిటెండెంట్ గుడి బోయిన రాజు, సెంటర్ లెవెల్ అబ్జర్వర్ డి .మార్కండేయ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఇన్విజిలేటర్స్ శిక్షణ సమావేశం నిర్వహించి పరీక్ష నిర్వహణ సూచన సలహాలు వివరించినారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్‌తో సెంటర్‌నకు ఉదయం 10 గంటల వరకు చేరుకోవాలని తెలియజేశారు. కోదాడలో రెండు సెంటర్లలో బాలికల ఉన్నత పాఠశాల యందు 218 మంది, బాలుర ఉన్నత పాఠశాల యందు 170 విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చలకుర్తి నందు నవోదయ పాఠశాల ఉన్నట్లు తెలియజేశారు.

సాగు చేయని భూముల పరిశీలన

నవతెలంగాణ-మునగాల

మండలంలోని వివిధ గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూములను శుక్రవారం రెవెన్యూ వ్యవసాయ అధికారులు పరిశీలించారు. రైతు భరోసా పథకాన్ని అర్హులైన వారికి అందించేందుకు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. కొక్కిరేణి, తాడ్వాయి, కలకోవ, రేపాలలో సర్వే టీంలు భూములను క్షేత్ర స్థా యిలో పరి శీలించారు. వెంకట్రాం పురం గ్రామంలో గల ఇసుక పట్టీలను కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, తాడ్వాయిలో కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు డి ఎల్లయ్య,కొక్కిరేణి లో తాహసీ ల్దారు వలిగొండ ఆంజనేయులు, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. నారపరాజు రామారావు ఎఓ బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు,రెవెన్యూ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల పరిధిలోని తొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల సుధాకర్ శుక్రవారం మృతి చెందారు. ఈ మేరకు ఎమ్మెల్యే మందుల సామేలు మృతుని నివాసానికి చేరుకొని భౌతికయానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10000 ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, హీరూ నాయక్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని మహిళ మృతి

నవతెలంగాణ-నార్కెట్‌పల్లి



గుర్తు తెలియని మహిళ అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండలం లోని చెర్వుగట్టు వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెరువుగట్టు గుట్టపైన ఘాట్ రోడ్డు మధ్యలో గల శివుని విగ్రహం వద్ద గల షెడ్డు పక్కన గల చెట్టుకు గుర్తు తెలియని, మతిస్థిమితం లేని మహిళ (40) ఉరేసుకొని చనిపోయి ఉన్నది. గౌరీ సదన్ వద్ద విధులు నిర్వహిస్తున్న రూమ్స్ బుకింగ్ క్లర్క్ చీర నరేష్ చూసి ఈ విషయాన్ని చెరువుగట్టు దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అయినా ఎన్. ఇంద్రసేనారెడ్డికి తెలిపారు. అతను సంఘటనా స్థలానికి వచ్చి పరి శీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.క్రాంతికుమార్ తెలిపారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నాగారం, తిరుమలగిరికి సంబంధించిన షాదీ ముబారక్ మరియు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మందుల సామేలు విచ్చేసి 71 మందికి రూ.7,108,236 చెక్కులను వారి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ నాయక్, నాయబ్ తహసిల్దార్ జానీ మహమ్మద్, ఎంపీడీవో లాజర్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శనివారం | జనవరి 18, 2025 | www.navatelangana.com

అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని రాఘవపురం, నామవరం గ్రామాలలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నాలుగు సంక్షేమ పథకాల సర్వేను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవపురం గ్రామంలో సర్వేనెంబర్ 161లో గల భూములను పరిశీలించారు. క్వారీ ఉన్న ఏరియాలో గతంలో రైతుబంధు ఎత్తినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ప్రస్తుత సర్వేలో వ్యవసాయతర భూములను పరిశీలించి జాబితా నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సిబ్బందిని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ సంఘమిత్ర ఆర్ఐ నిర్మల పంచాయతీ కార్యదర్శులు మౌనిక రేణుక సిబ్బంది పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు ప్రభుత్వ పథకాల అమలు చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపడుతున్నటువంటి పథకాలను అమలు చేయాలని సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం శివన్నగూడ రిజర్వాయర్ భూనిర్వాస్తులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించడం లేదని,పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.లక్షల రూపాయల విలువ చేసే తమ సాగు భూములను కోల్పోయి గత కొన్ని సంవత్సరాలుగా భూ నిర్వాసితులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం కాలయాపన చేయకుండా భూ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం,ఇండ్లు,ఇండ్ల స్థలాలు అదేవిధంగా భూ నిర్వాసితుల కుటుంబాలలో చదువుకున్న యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించి,ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పూర్తయిన 'డబుల్' ఇండ్లను 30 రోజుల్లో పంపిణీ చేయకపోతే ...

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పంపిణీ చేస్తాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



మున్సిపల్ పట్టణ కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను 30 రోజుల్లో ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదలను గుర్తించి పంపిణీ చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఆ పార్టీ పట్టణ కార్యాలయంలో పోచంపల్లి పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి పదేండ్లకాలంలో ఏ ఒక్కరికీ పంపిణీ చేయలేదని విమర్శించారు.పోచంపల్లి పట్టణ పరిధిలో కొన్ని ఇండ్లను నిర్మాణం చేసి కూడా పేదలకు ఎందుకు పంపిణీ చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పి ఏడాదవుతున్నా నూతన ఇండ్లు ఇవ్వకపోగా గత ప్రభుత్వం పూర్తి చేసిన ఇండ్లనూ ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు.గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా మాటలతో కాలమెళ్ల దీస్తుందన్నారు.పోచంపల్లి పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన వారికి కాకుండా కొంతమందికి డబ్బులు తీసుకుని ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి చర్చ జరుగుతుందన్నారు. అట్లకాకుండా ఇండ్లు లేని నిజమైన పేదలకు ఈ 30 రోజులలో మౌలికసమస్యలు కల్పించి పంపిణీ చేయాలని లేదంటే తమపార్టీ ఆధ్వర్యంలో నిజమైన పేదలకు గుర్తించి ఇండ్లను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.పట్టణ కమిటీ సభ్యులు వడ్డెపల్లి యాదగిరి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు గూడూరురాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నది ఉన్నట్టు వాస్తవాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో ప్రజలు ఎదురవుతున్న సమస్యలపై ఉన్నది ఉన్నట్టుగా ఎప్పటికప్పుడు రాసే పత్రిక నవ తెలంగాణ పత్రిక అని అన్నారు. మంచి కథనాలు అందిస్తూ, ప్రజల మన్ననలను పొందిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్‌ఓ రమేష్ కుమార్, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐతబోయిన రాంబాబు గౌడ్ , టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు పాల్వాయి జానయ్య, నవతెలంగాణ రిపోర్టర్ చల్లా రామారావు, ప్రైమ్9న్యూస్ సూర్యాపేట రిపోర్టర్ వేల్పుల ప్రవీణ్ కుమార్,పుట్టా రాంబాబు గౌడ్, ప్రభు, రూధర్ బిక్షం,నందిపాటి సైదులు,అజయ్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బషీర్‌కు సన్మానం

నవతెలంగాణ-కోదాడ టౌన్



నూతనగా నియమించిన కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ షేక్ బషీర్‌ను టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది కె.ఎల్.ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిచారు. ఈ సందర్భంగా కెఎల్ఎన్ మాట్లాడుతూ ప్రజాబలం ఉన్న కార్మిక నాయకుడు బషీర్‌కు మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్, కౌండిన్య గౌడ సంఘం కార్యవర్గ సభ్యులు మొక్క రమేష్ గౌడ్,గుండు వేలాద్రి గౌడ్, యరగాని నాగ శేషు గౌడ్,కారింగుల అరవింద్ గౌడ్,కాసాని వీరబాబు గౌడ్, పుట్ట వెంకటేష్ గౌడ్,కారింగుల శ్రీనివాస్ గౌడ్,యరగాని సతీష్ కుమార్,యరగాని పవన్ కుమార్,కె.ఎల్.ఎన్ యువసేన మిత్రమండలి సభ్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్, కాసర్ల సత్యరాజు,శీలం ధనేష్ నాయుడు, చలిగంటి ప్రసాద్, నంచర్ల జగన్నాథ చారి,బండి సత్తార్, భూమా శ్రీనివాస్, కొండురి వీరయ్య, కావేటి రవి,సట్టు గోపాలకృష్ణ, పొనుగోటి శివ తదితరులు పాల్గొన్నారు.



యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

యువత చదువుతోపాటు క్రీడల్లోరాణించి మంచి గుర్తింపు సాధించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీబీకేవీ, ఎన్‌వీఆర్ జట్టుల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సీబీకేవీ జట్టు విజయం సాధించగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. క్రీడల వల్ల యువకుల్లో శారీరకదారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసంపెంపొందుతుందని అన్నారు. క్రీడల వల్ల యవకుల్లో స్నేహ సంబంధాలు మెరుగవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చిలుకూరు బాలు, రవినాయక్, జానిపాషా, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ధర్మానాయక్, రమేష్‌నాయక్, చక్రినాయక్, శరత్, అశోక్‌నాయక్, కృష్ణ, అనిల్‌కుమార్, నాగునాయక్, కోటి,శ్రీధర్, లక్ష్మణ్, ప్రశాంత్, మహేష్, గని, నానితదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మకు నివాళులర్పించిన పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-మునుగోడు

సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లి కంటి సత్యం తల్లి నెల్లికంటి పార్వతమ్మ ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురిగి చలపతి, తీర్పురి వెంకటేశ్వర్లు, బీజేపీ మండల నాయకులు దళిత మోర్చా అధ్యక్షులు పందుల యాదయ్య, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పేరుమాల్ల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ అభివృద్ధి చైర్మెన్ దోసపాటి ప్రసాద్ కోరారు. మన ఊరు మన గుడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దేవాలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మన ఊరు మన గుడి కార్యక్రమ స్ఫూర్తిలో స్థానిక సన్షైన్ అవెన్యూ కాలని అధ్యక్షుడుకొప్పు రాము, పూరూప దంపతులు తమ తల్లిదండ్రులు కాశీ కోప్పనర్సింగ్-కొప్పు ఉత్తరమ్మల జ్ఞాపకార్థంగా రూ.12,500 విలువ చేసే వేలు అభిషేకం పాత్రను ఆలయ కమిటీకి అందజేసారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కారం పూడి వెంకటాచారులు, ఆలయ పదరాజు రమేష్, దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కంటి సమస్యను పరిష్కరించాలన్నదే రాజన్న లక్ష్యం

నవతెలంగాణ -మునుగోడు

గ్రామాల్లో కంటి సమస్యతో బాధపడుతున్న వారికి కంటి సమస్యలను పరిష్కరించాలన్నదే రాజన్న లక్ష్యమని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 19 న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక క్యాంప్ కార్యాలయంలో నిర్వహించే శంకర కంటి ఆసుపత్రి , ఫీనిక్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు నియోజకవర్గంలోని మునుగోడు , చండూరు , గట్టుపల మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి చూపు సమస్యతో బాధపడుతున్న నియోజవర్గంలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపెల్లి సైదులు,నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,మునుగోడు మండల కాంగ్రెస్ నాయకులు చెరుపల్లి వెంకన్న,మాదగోని రాజేష్ గౌడ్,నడిమిపల్లి యాదగిరి,జంగిలి నాగరాజు, మునుగోటి సాయి కుమార్ పాల్గొన్నారు.

24న గీత కార్మిక సంఘం జిల్లా సమావేశం

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 24న యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ పక్కన ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న గీతకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు కప్పల(పరిటాల) రవికుమార్‌గౌడ్ కోరారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.జిల్లా కమిటీ సభ్యులు, గౌడ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాలల హక్కుల రక్షణకు కృషి చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



బాలల హక్కుల పరిరక్షణ కోసం న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మనో వైకల్యం ఉన్న బాలలకు కూడా హక్కులు ఉంటాయని మానసిక వికలాంగుల రక్షణకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వెంటనే జిల్లా న్యాయ సేవా సంస్థను ఆశ్రయించాలని కోరారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పి. శ్రీవాణి మాట్లాడుతూ ప్రజలలో న్యాయ పరిజ్ఞానాన్ని పెంపొందించడం కోసం జిల్లాలోని అనేక ప్రాంతాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. బాల, బాలికల హక్కుల పరిరక్షణ కోసం తమ సంస్థ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్స్ సత్యనారాయణ పిళ్లే, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బి. రవికుమార్, సిడబ్ల్యుసి చైర్మన్ రమణారావు, జేజేబి మెంబర్ జి.మోహన్ రావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎన్.స్రవంతి, ఎన్.యాదగిరి ప్రిన్సిపల్ అరోరా లాకాలేజ్, నల్గొండ, టూ టౌన్ ఎస్ఐ ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. వివిధ చట్టాల ద్వారా మైనర్ బాల బాలికలకు, మానసిక వికలాంగుల కోసం రూపొందించిన కమిటీ మెంబర్లకు అనేక హక్కులను వివరిస్తూ వారు పారా లీగల్ వాలంటీర్లు, పానెల్ న్యాయవాదులకు ఆయా చట్టాలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జ్యుడీషియల్ ఆఫీసర్ నరసింహ చారి, ప్యానల్ న్యాయవాదులు, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్స్ పాల్గొన్నారు.

గొలుసు కట్టు చెరువులన్నీ నింపాలని అన్నదాతల దీక్ష



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల రైతులకు సాగునీరందిస్తూ గొలుసుకట్టు చెరువులన్ని నింపాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రాజపేట రైతులు, గోపాల్ చెరువు పరివాహక రైతులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులు గోపాల్ చెరువు వద్దకు వెళ్లి తమ కన్నీటి గోసను వెలిబుచ్చారు.ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి ఎన్నికల తర్వాత విస్మరిస్తున్నారని ఆరోపించారు.మండలంలోని గొలుసు కట్టు చెరువులన్ని నీటితో నింపి, పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రైతుల ఐక్యత వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు.అఖిలపక్షం మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కొన్ని పార్టీల వారు రైతులతో కలిసి నిరసన కన్నీటిగోస కార్యక్రమానికి హాజరయ్యారు.విషయం తెలుసుకున్న మండలంలోని వివిధ గ్రామాల రైతులు హుటాహుటిన రాజపేటకు వచ్చేశారు.రాజపేటలోని మహాత్మాగాంధీ విగ్రహం ముందు నిరసన దీక్షకు బైఠాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట నిలబెట్టుకోవాలని, రాజపేట మండలానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రాజపేట మండలానికి సాగునీరు వచ్చేవరకు తమ ఆందోళన విరమించేది లేదన్నారు.అవసరమైతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమవుతామని హెచ్చరించగా బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ నాయకులు రైతులకు బాసటగా నిలిచారు. యువత కూడా రైతులకు తమ మద్దతు తెలిపారు.బుజ్జగింపులకు మాయమాటలకు వినేది లేదని కేవలం సాగునీరే తమ లక్ష్యమని రైతులు హెచ్చరించారు.సాగునీరు అందించాలంటూ ఫ్లకార్డులతో ప్రదర్శన చేశారు.

గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పోరాటం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సర్దార్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దూడల రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథంగౌడ్ అన్నారు.శుక్రవారం ఆ సంఘం మండలస్థాయి సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతకార్మికులకు ప్రభుత్వం తక్షణమే సేఫ్టీమోకులను అందించాలని కోరారు.అదేవిధంగా వృత్తి నిర్వహణలో భాగంగా ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఎక్స్‌గ్రేషియా తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.50 ఏండ్లు నిండిన గీతకార్మికులకు అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. గీతకార్మికుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం పోరాట నిర్వహిస్తామని తెలిపారు. సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఫిబ్రవరిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ ఆలేరు మండల అధ్యక్షుడు పోతుగంటి సంపత్‌కుమార్‌గౌడ్, సంఘం సీనియర్ నాయకులు మచ్చ నర్సింహగౌడ్,తోట సత్యంగౌడ్, లక్ష్మణ్ గౌడ్,వెంకటేష్‌గౌడ్,హనుమంత్‌గౌడ్,లక్ష్మణ్‌గౌడ్,యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై రాజీలేని పోరాటాలు

- సీపీఐ జిల్లా అధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-చిలుకూరు

రైతాంగ సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తామని సీపీఐ జిల్లా అధ్యక్షులు బెజవాడ వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని దొడ్డ నరసయ్య భవనంలో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని నేటి వరకు అమలు చేయలేదన్నారు. వచ్చే నెలలో జిల్లా స్థాయి రైతు సంఘం సమావేశం జరుగుతున్నందున రైతులందరూ పాల్గొని రైతు సంఘం సభ్యత్వాలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ కౌలు రైతు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ అన్యం పాపిరెడ్డి బొల్లు ప్రసాదు కోటి నారాయణ వీరబాబు జక్కుల రమేష్ మామిడి నరసయ్య పుట్టపాక అంజయ్య పోకల వెంకటేశ్వర్లు మాతంగి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన రాసమల్ల నరసయ్య ఇటీవల మృతి చెందారు.వారి కుటుంబానికి శ్రీరామ్ బేకరీ ప్రోప్రైటర్ కట్కూరి విజయ్‌కుమార్‌రెడ్డి తనతండ్రి మల్లారెడ్డి జ్ఞాపకార్థం రూ.2500 ఆర్థికసాయం అందజేశారు.అదేవిధంగా గ్రామానికి చెందిన తెలంగాణ యువసేన ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, ఆర్థికసాయం వేర్వేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రవణ్‌కుమార్‌రెడ్డి,రాసమల్ల మహేష్, రాసమల్ల భాస్కర్,కరుణాకర్, ఎడ్ల శరత్, మురారిశెట్టి ఉదయ్, వెంకటేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పాముకుంట గ్రామంలో తిప్పగల్ల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.మృతురాలి కుటుంబానికి జైభీం ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరామర్శించారు.50కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం రమేష్, ప్రకాష్, జ్యోతిబాబు, బేగంపేట రాజయ్య, వట్టిపల్లి రాజు, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పైకప్పు కోసం రేకులు అందజేసిన కేదారిగౌడ్

నవతెలంగాణ-రాజపేట

రాజపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో సిరిపంగ బలనర్సమ్మ ఇంటికి శుక్రవారం స్వాతి చికెన్ సెంటర్ నమిల కేదారిగౌడ్ రూ.11000 విలువైన రేకులు ఇప్పించారు.ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు నమిల కేదారిగౌడ్‌కు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగల్ల శ్రీనివాస్, కోయ మల్లికార్జున్, కోయ కనుకెయ్య, పెద్దోళ్ల కరుణాకర్, కోయ రాజు, సగ్గు లక్ష్మన్, కోయ మధు, కోయ జాన్, గోళ్లేన ప్రశాంత్, అవినాష్, చింటూ, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బొమ్మలరామారం



సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్న మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం అన్నారు.బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామంలో శుక్రవారం ఇంటింటికి కరపత్రం ప్రచారం నిర్వహించారు.అనంతరం మండల నాయకులతో కలిసి రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజా సమస్యల పరిస్థితి 'ఎక్కడ వేసిన గొంగడి' అన్నచందంగానే ఉందన్నారు. ప్రభుత్వాలు వచ్చిన సమస్యలు పెరగడం తప్ప తగ్గడం లేదని మండిపడ్డారు. సమగ్రంగా అభివృద్ధి చెందాలి అంటే వ్యవసాయరంగం పరిశ్రమిక రంగం మరింత అభివృద్ధి కావాలని, విద్య వైద్యం ఉపాధి అందరికీ అందుబాటులోకి రావడం, గ్రామాల్లో ,పట్టణాల్లో మౌలికవసతుల సాధన కోసం ఈ మహాసభల్లో పోరాటాల రూపకల్పన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ప్యారారం వెంకటేష్, బాలకృష్ణల, జోహార్‌లాల్, శంకరయ్య, శ్రీపతి రాములు, బండశ్రీధర్, ముత్తిరెడ్డి కాశయ్య, వడ్లకొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

యువత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

- యువజన నాయకులు సంతోష్ యాదవ్

నవతెలంగాణ-మర్రిగూడ

యువత లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణ,అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్ప కుండా దరిచేరుతుందని మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన యువజన నాయకులు,సామాజిక కార్యకర్త వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు.శుక్రవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సంతోష్ యాదవ్ విజేతలకు ప్రైజ్ మనీ తో పాటు,ట్రోఫీలను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.యువతను విద్యా,క్రీడా రంగాలలో ప్రోత్సహించడమే తన లక్ష్యమని,గ్రామ అభివృద్ధిలో తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా ముగించినందుకు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రథమ బహుమతి 25000 శ్రీరామ్ టీమ్ కు,ద్వితీయ బహుమతి 15000 సాయిశ్వర్ టీమ్ కు,తృతీయ10000 అభి టీమ్‌కు నగదుతో పాటు ట్రోఫీలను ఆయన మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దంటు జగదీశ్వర్ తో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కుక్కడపు యాదయ్య గౌడ్, డా.రమణ, నాయకులు, ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

